www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 18 జనవరి 2023
5



ఇన్‌ఛార్జి ఆర్‌జెడికి శుభాకాంక్షలు

కడప అర్బన్: కడప జోన్ పాఠశాల విద్య ఇన్‌ఛార్జి ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా బాధ్యతలు చేపట్టిన బి. ప్రతాపరెడ్డికి ఏపీటీఎఫ్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన్ను కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు ఖాదర్‌బాష, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు చెంచిరెడ్డి, చింతకొమ్మదిన్నె మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి జిల్లా కౌన్సిలర్లు రమణ, రమణారెడ్డి ఉన్నారు.

వెంకటకృష్ణారెడ్డికి వీడ్కోలు.. పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా పనిచేస్తూ ఏపీ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్‌గా బదిలీపై వెళుతున్న మార్తాల వెంకట కృష్ణారెడ్డికి మంగళవారం పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు, సంబేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, పిఆర్‌టియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

'అన్నమయ్య'కు టెండర్లు

- పోటీలో రెండు కాంట్రాక్టు సంస్థలు
- నేడు రివర్స్ టెండరింగ్?
- నెలాఖరులో అగ్రిమెంట్

ప్రజాశక్తి - కడపప్రతినిధి

అన్నమయ్య రిజర్వాయర్ పునర్నిర్మాణానికి కసరత్తు ఊపందుకుంది. 2021 నవంబర్‌లో జవాద్ తుఫాన్ ధాటికి అన్నమయ్య మట్టికట్ట పూర్తిగా తెగడంతో నామరూపాలు లేకుండా పోయిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం పునరుద్ధరణకు సంబంధించి ఇరిగేషన్ ఇంజినీరింగ్ నిపుణులతో విజయవాడకు చెందిన హైడ్రాలజీ, డిజైనింగ్, గేట్ల పెంపు, నీటి విడుదల సామర్థ్య పెంపు వంటి ఇతర విభాగాలకు సంబంధించిన ఇంజినీరింగ్ నిపుణులు, జిల్లా ఇంజినీరింగ్ నిపుణులు, ఉన్నతాధికారులు పలుమార్లు పరిశీలించిన సంగతి తెలిసిందే. అనేక వడపోతల ఓ ప్రయివేటు ఏజెన్సీ సహాయంతో ప్రతిపాదనలు తయారు చేయించారు. వందేళ్లలో ఏటా బహుదా నదికి వచ్చే వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకుని కాంక్రీట్ డ్యామ్‌ను నిర్ణయించారు. గత ఏడాది డిసెంబర్ మూడవ తేదీన జిఒను జారీ చేసిన సంగతి తెలిసిందే. జిల్లా ఇంజినీరింగ్ యంత్రాంగం అదే నెల మూడవ వారంలో టెండర్లు పిలిచింది. రాఘవ, పిఎల్ఆర్ వంటి కాంట్రాక్టు సంస్థలు పాల్గొన్నట్లు తెలుస్తోంది. నేడో, రేపో టెండర్లను ఓపెన్ చేయనున్నట్లు సమాచారం. రివర్స్ టెండరింగ్ ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం సిఒటి విభాగానికి పంపించనున్నారు. సిఒటి ఆమోదం లభించిన అనంతరం ఎంపికైన సంస్థతో అగ్రిమెంట్ కుదుర్చుకుని పనుల్ని గ్రౌండింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. జిఒలో పేర్కొన్న మేరకు రెండేళ్ల వ్యవధిలో కాంక్రీట్‌తో కూడిన రిజర్వాయర్‌ను పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది.



వరదల్లో కొట్టుకుపోయిన డ్యామ్ కట్ట (ఫైల్‌ఫోటో)

నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి-కడప అర్బన్

నాడు-నేడు రెండో విడత పనులకు సంబంధించి నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని జెసి సి.ఎం. సాయికాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సభాభవన్‌లో మనబడి 'నాడు నేడు' రెండో విడత పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజినీరింగ్ అధికారులతో జెసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 40 శాతం పైగా పాత శాలల్లో మంజూరైన మరుగుదొడ్లు, విద్యుత్, ప్రహరీ, అదనపు తరగతి గదులు, వంటగది, స్వల్ప మరమ్మతులు తదితర అభివృద్ధి పనులను సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఫొటో తీసి వారం లోపు పంపించాలన్నారు. రూ.288 కోట్లతో జిల్లా వ్యాప్తంగా 998 పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలల్లో చేపట్టిన పనులు నాణ్యతగా నిర్మించాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపా లుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవ న్నారు. మండల స్థాయిలో ఎంఇఒ, ఇంజినీరింగ్ అధికారి ఎప్పటి కప్పుడూ ప్రతి పనిని తనిఖీ చేస్తూ నివేదికల ందించాలని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పనుల ఫోటోలను ఆన్‌లైన్‌లో ఎస్‌టిఎంఎస్‌లో నమోదు చేసి పంపాలన్నారు. మొదటి విడతలో వైఎస్ఆర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాల్లో నిలవగా. ప్రస్తుతం జరుగుతున్న రెండో విడత పనుల్లోనూ మొదటి స్థానంలో ఉండాలని చెప్పారు. దీనికి సంబంధించి ప్రతివారం విద్యాశాఖ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షిస్తామని పేర్కొన్నారు. ప్రతి సమావేశానికి లక్ష్యంలో వెనుకబడిన 15 మండలాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కూడా హాజరవ్వాలన్నారు. సమగ్ర శిక్ష పీడీ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడూ ఖర్చులు, బిల్లులు, ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా విద్యా శాఖ అధికారి చెప్పలి దేవరాజు, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఇఇ కరుణాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్, మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, సమగ్ర శిక్ష కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి సాయికాంత్ వర్మ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చంద్ర ఓబుల్‌రెడ్డి, జెవివి నాయకులు

చెకుముకి రాష్ట్ర సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కడప అర్బన్

ఈ నెల 21, 22వ తేదీలలో కడపలో నిర్వహించనున్న చెకుముకి రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాల పోస్టర్‌ను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, ఆహ్వాన కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కందుల రాజేశ్వరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు సరస్వతి, సునీత, కామేశ్వరమ్మ, ప్రేమ్, కెఎస్ఆర్ఎం కళాశాల ఎమ్‌డి డాక్టర్ చంద్ర ఓబుల్‌రెడ్డి మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంచే క్రమంలో జెవివి కృషి ప్రశంసనీయమన్నారు. జెవివి రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలకు అవగాహన కల్పించడానికి, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడానికి జెవివి ఈ సంబరాలు నిర్వహిస్తోందన్నారు. ప్రధానంగా యువతను లక్ష్యంగా చేసుకొని వారిలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందింపచేస్తే సమాజంలో ఆలోచనపరులుగా సరైన జ్ఞానంతో పెరుగుతారన్నారు. పాఠశాల విద్యార్థులలో సైన్స్‌ను ప్రాచుర్యంలోకి తీసుకురావడం, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో చురుకుగా పాల్గొంటుందని తెలిపారు. మా సంస్థ ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ ఫెస్టివల్ అని పిలవబడే ఒక మెగా సైన్స్ ఈవెంట్‌ను పాఠశాల, మండలం, జిల్లా చివరకు రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తోందన్నారు. ఇందులో సైన్స్ జ్ఞానాన్ని పెంపొందించడానికి క్విజ్‌లు, పరీక్ష, ప్రయోగాలతో సహా అనేక వినోదాత్మక సైన్స్ కార్యకలాపాలు ఉంటాయన్నారు.

22న గ్రంథావిష్కరణ సభ

కడప అర్బన్ : డాక్టర్ వేమిరెడ్డి సులోచనాదేవి ఆంగ్లంలో రచించిన, తిరుమల తిరుపతి దేవస్థానములు ప్రచురించిన 'ఎ కంపెండియమ్ ఆఫ్ నేమ్స్ ఇన్ ది వాల్మీకి రామాయణ' గ్రంథావిష్కరణ సభా కార్యక్రమాన్ని ఈ నెల 22 ఉదయం 10 గంటలకు కడప నగరంలోని ఐఎమ్ఎ హాల్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ పుత్తా బాలిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వాల్మీకి రామాయణంలోని పేర్లకు సంబంధించిన సమాచారాన్ని ఇందులో సంక్షిప్తంగా వివరించినట్లు పేర్కొన్నారు. సభాధ్యక్షులుగా 'భారత భారతి' పుత్తా పుల్లారెడ్డి, ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మధురాంతకం నరేంద్ర, గ్రంథ సమీక్షకులుగా సిలికాన్ ఆంధ్ర విశ్వ విద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ లింగ్విస్టిక్ ప్రొఫెసర్ డాక్టర్ అద్దంకి శ్రీనివాస్, ప్రత్యేక అతిథిగా శ్రీ అన్నపూర్ణ నిత్యాన్నదాన క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు గండ్లూరు నారాయణరావు పాల్గొంటారన్నారు.

కొమ్మలను తొలగించండి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించాలని టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య కోరారు. మంగళవారం కార్పొరేషన్ ఎఒకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ సర్కిల్‌లో చెట్లు అడ్డదిడ్డంగా విద్యుత్ తీగలు మించి ఎత్తు పెరిగి ఎన్టీఆర్ విగ్రహం కనపడని స్థితికి చేరుకుందని పేర్కొన్నారు. సర్కిల్ ఆహ్లాదం కోల్పోయిందని, వెంటనే అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను తొలగించి సర్కిల్ ఆహ్లాదకరాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు మల్లికార్జున, మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు ఇమ్రాన్, ఎస్సి సెల్ అధ్యక్షుడు ఓబులేసు నగర 5, 39 ,47 డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయ శేఖర్, గౌస్ పిర్, జనార్దన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏవో కు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

కడప : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్, ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ కోర్సులలో 30 రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తున్నామని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18-45 సంవత్సరాల లోపు వయసుగల నిరుద్యోగ మహిళలు పై తెలిపిన కోర్సులలో ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9440905478, 6302833546లలో సంప్రదించాలన్నారు.

20న ఉమ్మడి జిల్లా కబడ్డీ జట్ల ఎంపికలు

కడప : ఈనెల 20న ఉదయం 9 గంటలకు కడపలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ (డిఎస్ఎ) మైదానంలో కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల సీనియర్స్ జిల్లా కబడ్డీ మహిళలు, పురుషుల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. గోవర్ధన్ రెడ్డి, కోచ్ జనార్ధన తెలిపారు. జిల్లాస్థాయి జట్ల ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల లిస్టు తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే పురుషులు 85 కిలోలు, మహిళలు 75 కిలోల లోపు బరువు ఉండాలని తెలిపారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25, 26, 27 తేదీలలో విశాఖపట్నం అనకాపల్లి జిల్లా అంకుపాలెంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అర్హత, ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికలకు హాజరు అవ్వాలని వారు కోరారు.

పీడిత ప్రజా గొంతుక జ్యోతిబసు

13వ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

పీడిత ప్రజల గొంతుక మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్ అన్నారు. మంగళవారం పాత బస్టాండ్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జ్యోతిబసు 13వ వర్ధంతి సభ సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. బసు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జ్యోతిబసు 1996లో ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రధానమంత్రి పదవికి అర్హుడని ఏకగ్రీవంగా ప్రతిపాదించినా నాటి 61 వామపక్ష ఎంపీలతో, 450 పైగా ఉన్న పాలక , ప్రతిపక్షాల ఎంపీలను నిజాయితీగా పరిపాలనలో భాగస్వాములు చేయటం కష్టమని, సిపిఎం కేంద్ర కమిటీ ప్రజల కోసం తిరస్కరించిందని పేర్కొన్నారు. 23 సంవత్సరాల సుదీర్ఘ ముఖ్యమంత్రి అనుభవం కలిగిన వ్యక్తి అయ్యి ఉండి కూడా, సిపిఎం కేంద్ర కమిటీ నిర్ణయానికి కట్టుబడి ప్రధానమంత్రి పదవిని తిరస్కరించారని గుర్తు చేశారు. సెమీఫాసిస్ట్ కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి, 1977లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వామపక్ష కూటమిని ఏర్పాటు చేసి సిపిఎం తరపున నిరాఘాటంగా సిఎంగా 23 సంవత్సరాలు కొనసాగారని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా నిజాయితీగా భూ సంస్కరణలు ప్రవేశపెట్టి అసెంబ్లీ ఆమోదంతో అమలుచేసి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. 1930-35 చిట్టాగాంగ్ విప్లవ దళంలో సభ్యుడై నాటి నుంచి1996 వరకు ప్రత్యక్షంగా విప్లవ రాజకీయాలలో కొనసాగుతూ, 1944లో దేశవ్యాప్త రైల్వే కార్మికుల సమ్మెకు నాయకత్వం వహించి బ్రిటీష్ వారి గుండెల్లో గుర్రాలు పరిగెత్తించిన దీశాలి జ్యోతిబసు అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, కడప నగర కమిటీ సభ్యులు వెంకటసుబ్బయ్య, డి.ఓబులేసు, సిపిఎం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



జ్యోతిబసు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

తండ్రి చేతిలో తీవ్రంగా గాయపడ్డ

అభితేష్‌రెడ్డి బ్రెయిన్‌డెడ్

అవయవ దానానికి సంకల్పించిన తల్లి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో ఈ నెల 13న రాత్రి కన్నతండ్రి విచక్షణా రహితంగా దాడి చేయడంతో బాసిరెడ్డి నరసింహ అభితేష్ రెడ్డి (16) తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఈనెల16న రాత్రి 10.26 గంటలకు బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. భర్త, కుమారుడిని కోల్పోయి పుట్టెడు దుఃఖాన్ని దిగమింగి మరో ఐదుగురు అభాగ్యులకు పునర్జన్మనిచ్చేందుకు అవయవదానం చేయాలని తల్లి తులశమ్మ సంకల్పించారు. ఈ నేపథ్యంలో జీవన్ దాన్ ట్రస్ట్ నిర్వాహకులు, అపోలో వైద్యులు ఎస్పి అన్బురాజన్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి పోలీస్ ప్రక్రియ ముగించి అవయవదానానికి మార్గం సుగమం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎస్‌పి హైదరాబాద్‌కు వెళ్లి త్వరితగతిన పోలీస్ ప్రక్రియను వేగవంతంగా ముగించి అవయవ దానానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రొద్దుటూరు రూరల్ ఇన్‌ఛార్జి సిఐ యుగంధర్‌ను ఆదేశించారు. దీంతో సిఐ హైదరాబాద్‌కు బయలు దేరి పోలీస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేశారు. అభితేష్‌రెడ్డి మృత దేహాన్ని జీవన్‌దాన్ ట్రస్ట్‌కు అప్పగించారు. తద్వారా గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు సేకరించి గ్రీన్ ఛానల్ ద్వారా గ్రహీతలకు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందించారు. భర్తను, కన్నబిడ్డను కోల్పోయి ఆవేదనలో ఉన్నప్పటికీ సాటివారికి సాయపడాలనే సంకల్పంతో తమ బిడ్డ అవయవాలను దానం చేసిన తల్లిని ఎస్‌పితోపాటు జీవన్ దాన్ ట్రస్ట్ నిర్వాహకులు, అపోలో వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు.



అభితేష్ రెడ్డి (ఫైల్‌ఫోటో)

పారిశుధ్య పనులు తనిఖీ

ప్రజాశక్తి- కడప అర్బన్

కార్పొరేషన్ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ మంగళవారం తెల్లవారుజామున 3,11,14 డివిజన్లలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. అందులో భాగంగా కార్మికుల హాజరు పట్టికలను పరిశీలించారు. ప్రతి ఒక్క కార్మికుడూ తప్పనిసరిగా వారికి కేటాయించిన సమయంలోగా హాజరు కావాలని ఆదేశించారు. గార్బేజ్ పాయింట్స్ తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు. 3వ డివిజన్ కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డితో కలసి డివిజన్‌లో తనిఖీలు నిర్వహించారు. నిజాం నగర్ లో భూగర్భ డ్రెయినేజీ బ్లాకేజీ లను గుర్తించి వాటిని మరమ్మతులు చేయంచాలని సంబంధిత ఇంజినీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. బహుజన నగర్‌లోని మెయిన్ రోడ్డులో పైప్‌లైన్ లీకేజీని వెంటనే మరమ్మతులు చేయించాలని, కొత్తగా వేసిన రోడ్డుకు సంబంధించి ఎంబుక్ రికార్డు చేయాలన్నారు. ఆటో నగర్‌లో రోడ్లు, కాలువలు, కల్వర్ట్ నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. స్కూల్‌కు ప్రహరీ నిర్మించాలని, దారి కూడా ఏర్పాటుచేయాలని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న బోరును వెంటనే రిపేరు చేయించాలని ఆదేశించారు.



పనులపై సూచనలు ఇస్తున్న కమిషనర్

కడప బుగ్గవంక వంతెనల సాధన కమిటీ ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న అలీఖాన్

ప్రజాశక్తి - కడప/కడప అర్బన్

నగరంలోని షహమీరియా మసీదు- పాత లా కాలేజీ వద్ద ఉన్న రెండు ప్రధాన వంతెనలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ కడప బుగ్గ వంక వంతెనల సాధన కమిటీ ఏర్పాటైంది. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ కో-కన్వీనర్ పఠాన్ మహమ్మద్ అలీఖాన్ సదరు కమిటీ వివరాలను వెల్లడించారు. కమిటీ కన్వీనర్‌గా ఎస్ హబీబ్, కో-కన్వీనర్లుగా పార్టీలు, ప్రజాసంఘాల నాయకులను ఎన్నుకున్నారని చెప్పారు. ఎన్ఆర్‌సి జిల్లా జెఎసి కన్వీనర్ బాబుభాయ్, తెలుగుదేశం పార్టీ తరపున అమీర్ బాబు, హరిప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ , సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి, జనసేన నాయకుడు గౌస్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు శ్రీనివాసులు, లోక్‌సత్తా నాయకులు కృష్ణయ్య, ఎస్‌డిపిఐ నాయకుడు జహీరుద్దీన్ కో- కన్వీనర్లుగా నియమించినట్లు వెల్లడించారు. కార్యదర్శిగా గఫార్, హబీబ్ ఖాన్ , మక్బూల్ బాషా , తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి షేక్ జియావుద్దీన్ , తెలుగుదేశం పార్టీ 44వ డివిజన్ ఇన్‌ఛార్జి పఠాన్ ఖాజా పీర్, దస్తగీర్లను నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీ దశలవారీగా వంతెనల సాధనకు ఉద్యమాన్ని నిర్మించి ప్రజలు నాయకులు అందరిని భాగస్వాములుగా చేసుకొని పని చేస్తుందని వివరించారు. సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దిలేటి కమిటీ కో - కన్వీనర్లు బాబు భాయ్ మహమ్మద్, అలీ ఖాన్, రామ్మోహన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

నేడు కానిస్టేబుల్ నమూనా పరీక్షలు

ప్రజాశక్తి- అట్లూరు/ కడప అర్బన్

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం కానిస్టేబుల్ నమూనా పరీక్షలు నిర్వహించనున్నామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులందరూ వారికి కేటాయించిన పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయంలోగా చేరుకోవాలని తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పరీక్షలను కె.ఎస్. లక్ష్మణరావు సారథ్యంలో నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులకు కడప ఎస్‌సి డిగ్రీకళాశాల, ప్రొద్దుటూరు సృజన్ కోచింగ్ సెంటర్, బద్వేల్ నాగభూషణం డిగ్రీకళాశాల, మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమి, జమ్మలమడుగు ఎస్‌పి డిగ్రీకళాశాల, పోరుమామిళ్ల వర్ష కోచింగ్ సెంటర్‌లలో నిర్వహిస్తారన్నారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని చెప్పారు. కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమైన అభ్యర్థులకు తప్పకుండా నమూనా పరీక్ష ఉపయోగపడుతుందని అన్నారు. వివరాలకు 991258515,63023 07292లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్ ప్రవీణ్ కుమార్, అట్లూరు మండల నాయకులు కె.రామకృష్ణ పాల్గొన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించబోయే నమూనా కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

మేయర్‌ను పరామర్శించిన ఆర్టీసీ చైర్మన్

కడప అర్బన్ : మేయర్ సురేష్ బాబును ఆర్టీసీ ఛైర్మన్ మల్లిఖార్జున రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొంది కడపలోని తన నివాసానికి వచ్చిన మేయర్‌ను కలిసి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆరోగ్యం కుదులపడినట్టు మేయర్ తెలిపారు.త్వరగా కోలుకోవాలని చైర్మన్ ఆకాక్షించారు.

26న విద్యార్థులకు సాహిత్య పోటీలు


ప్రజాశక్తి - కడప అర్బన్

అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా మహాసభ సందర్భంగా ఈనెల 26న ఉదయం 10.30 గంటలకు సిపి.బ్రౌన్ గ్రంథాలయంలో సాహిత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పాఠశాల విద్యార్థులు (పదవ తరగతి వరకు) ఎవరైనా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మూడు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని తెలిపారు. కథ చెప్పడం, విద్యార్థులు తమకు నచ్చిన కథను ఎంపిక చేసుకుని చూడకుండా కథ చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పౌరాణికం, ధునికం ఏదైనా కావచ్చని తెలిపారు. విద్యార్థులు మూడు పద్యాలను మూడు శతకాల నుంచి లేదా విభిన్న కావ్యాల నుంచి ఎంచుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పద్యం చెప్పడంతో పాటు వాటి భావం కూడా చెప్పాలని తెలిపారు. విద్యార్థులే స్వయంగా వచన కవితగా కానీ, పద్యంలో కానీ, లేదా గేయ రూపంలో కానీ కవితను రాయాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ధ్రువపత్రాలతో పాటు ఉపయోగకర పుస్తకాలను కూడా బహుకరిస్తామని పేర్కొన్నారు. పోటీలో పాల్గొన దలచిన విద్యార్థులు తమ వివరాలను వాట్సప్ 83282 96952 ద్వారా పంపగలరని పేర్కొన్నారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఈనెల 29న నిర్వహించబోయే అరసం జిల్లా మహాసభల కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు.

చంద్రబాబును కలిసిన అమీర్‌బాబు

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మంగళవారం మంగళగిరిలోని తన నివాసంలో కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు కలిశారు. కడప నియోజకవర్గంలో పార్టీ బలాబలాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కడప నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలను, పార్టీలోని నాయకులను, కార్యకర్తలను కలుపుకుని పోయి పార్టీ పటిష్ఠతకు కృషి చేసి కడపఎమ్మెల్యే సీటును గెలుచుకుని రావాలని సూచించారని అమీర్‌బాబు అన్నారన్నారు. కడప నియోజకర్గంలో అధిష్టానం ఆదేశించిన ప్రతి కార్యక్రమాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నావు.. కడప గడ్డ మీద తెలుగుదేశం జెండా ఎగురవేయాలని చెప్పారని తెలిపారు. పార్టీలో అసమ్మతి రేకెత్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారని తెలిపారు పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహం చేసే వారి వివరాలు పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకువస్తే అలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసేందుకైనా వెనుకాడమని పేర్కొన్నారన్నారు. ఈ విషయంలో పార్టీ ఎల్లప్పుడూ తనకు అండ ఉండి సహకరిస్తుందని చెప్పారన్నారు.



చంద్రబాబుతో మాట్లాడుతున్న అమీర్ బాబు



మార్చి చివరి వరకు కెసికి నీరు

ప్రజాశక్తి-చాపాడు

కెసి కాలువకు ఈ ఏడాది మార్చి చివరి వరకు నీటిని విడుదల చేస్తామని అధికారులు ప్రకటన చేశారు. కెసి కాల్వ పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో ఆగస్టు రెండో వారంలో నీటిని విడుదల చేయడంతో వరి పంటను సాగు చేసి రైతులు నూర్పిడి చేశారు. ప్రస్తుతం ఆరుతడి పంటలు వరి పంట సాగు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన లేకపోవడంతో పంటల సాగుపై రైతులు వెనకడుగు వేశారు. మార్చి చివరి వరకు నీరు విడుదల చేస్తామని చెప్పడంతో దుక్కిళ్లు చేపడుతున్నారు. నూగు, దోస ఇతర ఆరుతడి పంటలు సాగు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. 6 నుంచి 8 వేల ఎకరాలలో పంటలు సాగయ్యే అవకాశం కనిపిస్తున్నది. ఇప్పటికే సాగు ఏర్పాట్లు చేపడుతున్నారు.

కృష్ణా బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రభుత్వం రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కర్నూలు కేంద్రంగా కృష్ణాబోర్డు యాజమాన్య కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఎపి, తెలంగాణ బోర్డులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఉపక్రమించిన నేపథ్యంలో శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం ఆనాడు నిర్ణయించిన మేరకు రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు ఉన్న నేపథ్యంలో కృష్ణా బోర్డు నీటి యాజమాన్య కార్యాలయాన్ని సీమలో ఏర్పాటు చేయడం సముచితంగా ఉంటుందన్నారు. సీమ ప్రాంతంలోని అన్ని జిల్లాలకు సంబంధించి 19 లక్షల ఎకరాలు ఉందని, అలాగే హంద్రీ-నీవా, గాలేరు-నగరి, ఎస్ఆర్‌బిసి, కుందూ-పెన్నా నదీ ప్రాంతాలు ఎక్కువగా ఇక్కడే ఉన్నాయన్నారు. రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణాబోర్డు యాజమాన్య కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో ఏర్పాటు చేస్తామని చెప్పడం శోచనీయమన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ కింద 19 లక్షల సాగు భూమి ఉంటే కృష్ణ నది యాజమాన్య బోర్డు కర్నూలు లో పెట్టకుండా విశాఖలో ఏ విధంగా పెడతారని ప్రశ్నించారు. కర్నూలు లో పెట్టాలని కేంద్ర జలశక్తి మంత్రి, ముఖ్య మంత్రికి కూడా లేఖ రాస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి నాయకులు గంటసాల వెంకటేశ్వర్లు, యర్రన్న పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి - మైలవరం

మండల పరిధిలోని వద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉపవైద్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రిల్లోని ప్రతి వార్డుతోపాటు పరిసరాలను సందర్శించారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. గర్భిణులు సుఖప్రసవం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. చిన్నపిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలని తెలిపారు. ఆమె వెంట డాక్టర్ మేరీ దీప్తి, డాక్టర్ సునీల్, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - చాపాడు



బహుమతులు అందుకుంటున్న యువకులు

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. మంగళవారం లక్ష్మిపేట గ్రామంలో సర్పంచ్ కర్నాటి శ్రీవిద్య బహుమతులు అందజేశారు. పండుగ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, చిన్నారుల నృత్యాలు గ్రామస్తులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో కార్య నిర్వాహకులు డి వెంకట సుబ్బారెడ్డి, చంద్ర మోహన్‌రెడ్డి, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. సిద్దారెడ్డిపల్లెలో చెన్నకేశవస్వామి గ్రామోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి గ్రామ యూత్ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.



బహుమతులు అందుకుంటున్న యువకులు

విభిన్న ప్రతిభావంతులకు చేయూతనివ్వాలి

ప్రొద్దుటూరు: అవ కాశమొస్తే విభిన్న ప్రతి భావంతులు అద్భు తాలు సృష్టిస్తారని ఇలాంటి వారికి చేయూ తనిచ్చి సహక రించాలని శ్రీ గాయత్రి సేవాట్రస్ట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ ప్రఖ్యా త జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీవేణు స్వామి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో విభిన్న ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతి భావంతుల్లో మానసిక ధృడత్వం ఉంటుందన్నారు. ఎలాంటి కష్టాన్నైనా ఎదు రొడ్డే ధీశాలులన్నారు. అవసరమైన సహకారాన్ని మాత్రమే మననుండి వారు ఆశిస్తారన్నారు. ఆల్ఆఫ్‌యు దివ్యాంగుల సేవాసొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు మాట్లాడుతూ కులమతాలకతీతంగా సహకరించి మానవత్వం చాటుకున్నారన్నారు.

పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలో నిర్వహిస్తున్న మోడల్ టౌన్ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో అన్ని శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 19 అభివృద్ధి పనులను ఎంతవరకూ పూర్తి చేశారని, నాణ్యత లోపం లేకుండా అధికారుల పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించాఉరు. పనుల నిర్మాణ పరిస్థితులను అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు. అంతకు మునుపు నగరి వనం, నైపుణ్య అభివృద్ధి సంస్థ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, పురపాలక ఇన్‌ఛార్జి, వైస్ చైర్మన్ వై.ఎస్. మనోహర్ రెడ్డి, ఆర్డీవో వెంకటేశు, అధికారులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

'చేతగాని వారే వ్యక్తిగత దూషణలకు దిగుతారు'

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్



మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి

అభివృద్ధి, పనులు చేయలేని చేతకానివారే వ్యక్తిగత దూషణలు చేస్తారని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారం కిందట మండల పరిధిలోని గొరిగనూరు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో యనుముల నాగ సుబ్బారెడ్డి, ఓబులేసు, విజయ్ కుమారులు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో, పోలీసులతో మాట్లాడుతూ ఉండగానే స్థానిక ఎమ్మెల్యే వచ్చి శవ రాజకీయాలు చేశారన్నారు. ఎమ్మెల్యే మృతుల కుటుంబాలకు ఒక లక్ష ఇచ్చి, ప్రభుత్వం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ 5 లక్షల పరిహారం ఇప్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పరిహారం జగన్ సొంత డబ్బు కాదని, ప్రజల ద్వారా పన్నులు వసూలు చేసి చెల్లించిన డబ్బు అనే విషయం ఎమ్మెల్యే గుర్తించుకోవాలన్నారు. ఈ నాలుగేళ్లల్లో నియోజకవర్గంలో చాలా సమయాల్లో ప్రమాదాలు జరిగాయని వారందరికీ నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఒక్క దేవగుడి పల్లెల్లో జరిగిన ప్రమా దానికేనా పరిహా రమని ప్రశ్నించారు.? ఓర్వలేనితనంతో తనకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక ఎమ్మెల్యే గుండెల్లో భయం పుట్టిందని విమర్శించారు. ఏ సమయంలో తనను, తండ్రిని, చిన్నానను మొత్తం దేవగుడి కుటుంబాన్ని తిట్టి పులివె ందుల నాయకుల దృష్టిలో పడి మళ్లీ ఎమ్మెల్యే టికెట్ కోసం చేస్తున్న ప్రయ త్నం అందరికీ తెలుసన్నారు. గడిచిన నాలుగేళ్లల్లో శాసనసభ్యుడుగా నియోజకవర్గంలో ఒక్క నిర్మాణం కానీ, కొత్త రోడ్డు కానీ, ఇళ్లు పూర్తిగా తయారైంది కానీ లేదన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రెండేళ్ల నుంచి ఒక్క గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమిం చలేకపోయారన్నారు. కార్యక్రమంలో భత్స వత్సల రెడ్డి, తులసిరెడ్డి, పాల్గొన్నారు.



గెలుపొందిన చిన్నారులకు బహుమతి అందిస్తున్న ఎస్ఐ హుస్సేన్

నృత్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని శిల్పారామంలో చిన్నారులు ప్రతర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా 3 రోజుల పాటు శిల్పారామంలో నిర్వహించిన సంబరాలులో భాగంగా బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురు ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రసాద్ కోలా, సిఎంపి క్లాత్ మర్చంట్ యజమాని పద్మనాభం సహకారంతో శ్రీ రాజా కళా నిలయం చిన్నారులచే జానపద, సినీ పాటలకు నృత్య ప్రదర్శన చేపట్టారు. మంగళవారం సాయంత్రం అశేష జనవాహిని, కుటుంబ సమేతంగా సందర్శించారు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన శ్రీ రాజా కళా నిలయం చిన్నారులకు ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ ఎస్ఐ హుస్సేన్, బలిజ సంఘం అధ్యక్షులు గురు ప్రసాద్, శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, డాన్స్ మాస్టర్ రాజా, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుల చేతులమీదుగా మెమెంటో లు అందజేసి అభినందించారు.

కలెక్షన్ సెంటర్ తనిఖీ

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని కామధేను ఎఫ్‌పిఒ వారికీ ఉద్యానవనశాఖ ద్వారా మంజూరైన 15 లక్షలుతో నిర్మస్తున్న కలెక్షన్ సెంటర్ పనులను మంగళవారం జిల్లా ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రవిచంద్రబాబు తనిఖీ చేసి, పనులు జరిగే విధానాన్ని పరిశీలించారు. పనులు పనితీరు, నాణ్యతను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ మాట్లాడుతూ ఎఫ్‌పిఒ ద్వారా రైతులకు ఎరువు అమ్మకాలు కూడా విక్రయించవచ్చని, అలాగే నర్సరీ సౌకర్యం కల్పించవచ్చని ఆయన తెలిపారు. కలెక్షన్ సెంటర్ పనుల్లో వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇప్పుడు వరకు జరిగిన పనులుకో నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో తంబళ్ల పల్లి హెచ్ఒ తేజస్విని రెడ్డి, ఎపిఎం ఎఎస్ ప్రాజెక్ట్ మేనేజర్‌గంగాద్రి పాల్గొన్నారు. ఎఫ్‌పిఒసిఇఒ అమరనాథ్‌రెడ్డి, కార్యదర్శి పెద్దరెడ్డపరెడ్డి, కోశాధికారి రఘురామిరెడ్డి, డైరెక్టర్ పి.నాగేశ్వరావు, కృష్ణ మూర్తి రెడ్డి, సంఘ రైతులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మైనార్టీల అభివృద్ధే తమ లక్ష్యమని ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. ఈనెల 19 నుంచి అజ్మీరులోని సుప్రసిద్ధ ఇస్లాం ధార్మిక గురువు హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ ఉరుసు ఉత్సవాల నేపథ్యంలో మంగ ళవారం స్థానిక హజరత్ ఖాజాపీర్‌మస్తాన్‌వలి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దర్గాలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, రాష్ట్ర మైనారిటీ కమీషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆఫా మొహి యుద్దీన్ పాల్గొని ప్రత్యేక చాదర్‌ను సమర్పించి, దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలోఆర్‌బికె చైర్మెన్ నీళ్లభాస్కర్, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్, దర్గా ట్రస్ట్ అధ్యక్షుడు సందాని, ముతవల్లీలు గఫర్ ఖాన్, రషీద్ సాహెబ్, మహల్ సర్పంచ్ రియాజ్ అహ్మద్ ఖాన్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాషా, సైపుల్లా, బబ్లు, ఖాద్రి, జాకీర్ హుస్సేన్, అమీన్ పీర్, రహంతుల్లా, ఉమర్ సాహెబ్ , సబ్దర్, మక్బూల్ , షాహిద్, గౌస్ , మహమూద్ బేగ్, అహ్మద్ బేగ్, రిజ్వానుల్లా పాల్గొన్నారు.

పెద్దిరెడ్డిని విమర్శించే స్థాయి కిషోర్‌కు లేదు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను విమర్శించే స్థాయి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి లేదని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆఫా మొహియుద్దీన్, మహల్ సర్పంచ్ రియాజ్ అహ్మద్ ఖాన్, మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్ పేర్కొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి అవినీతి, అక్రమాలకు పాల్పడాల్సిన దుర్గతి పట్టలేదని, కిరణ్ కుమార్ రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు అన్న అధికారాన్ని అడ్డుపెట్టుకొని, టిడిపి ప్రభుత్వంలో హౌసింగ్ కార్పొరేషన్ పదవిని అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయలు అడ్డగోలుగా దోచుకున్న చరిత్ర కిషోర్ కుమార్ రెడ్డిదేనని విమర్శించారు. మూడు దశాబ్దాల క్రితం అంబాసిడర్ కారుకు డీజిల్ డబ్బు కోసం కూడా అప్పులు పెట్టిన కిషోర్ కుమార్ రెడ్డి, నేడు హైదరాబాద్‌లో కోట్లాది రూపాయలతో ఇంద్రభవనం లాంటి ఎసిప్యాలెస్‌ను నిర్మించుకున్నారంటే ఏ వ్యాపారం చేసి సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలను వేధింపులకు, అవమానాలకు గురి చేసిన చరిత్ర కిషోర్ కుమార్ రెడ్డిదేనని, గతంలో కలికిరిలో ఒక ముస్లిం వ్యాపా రిని మోకాళ్లపై నిలబెట్టి చిత్రహింసలతో వంచనకు గురి చేశారని, అలాగే పలు వురు ముస్లింలను అవమానాలు, వేధింపులకు గురి చేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్ కల్పిం చారని అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి మరో రెండు అడుగులు ముందుకేసి ముస్లింలకు ఉపముఖ్యమంత్రి పదవిని, శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ పదవిని ఇవ్వడంతో పాటు నలుగురిని ఎమ్మెల్యేలు, మరో నలుగురిని ఎమ్మెల్సీలు, 12 మందిని రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు, ముగ్గురికి ప్రభుత్వ సలహా దారులుగా నియమించి ఎంతో గౌరవాన్ని ఇచ్చారన్నారు.

రేపు చేపల చెరువులకు వేలం

ప్రజాశక్తి-ములకలచెరువు

ఈ నెల19న గురువారం మండలంలోని బురకాయలకోట పంచాయతీ పరిధిలోని పలు చెరువులు వేలంపాట నిర్వహిస్తున్నట్లు సర్పంచు విజయమ్మ, కార్యదర్శి తెలిపారు. పంచాయతీపరిధిలో పెద్దచెరువు, చిన్నాయని చెరువు, మార్కిరిచెరువు, తిమ్మనాయునిచెరువు, బిద్దిరెడ్డిచెరువు, గంగి నాయనిచెరువు, దేవిరెడ్డి చెరువులు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటల్లో పాల్గొనే డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

టిడిపిలోనే మైనార్టీలకు సముచిత స్థానం

ప్రజాశక్తి-కలికిరి

టిడిపిలోనే ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం వుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నగిరిపల్లిలోని స్వగృహంలో రాష్ట్ర మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనీఫ్ ఆధ్వర్యంలో మైనారిటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ముస్లిం మైనార్టీలకు పెద్దపేట వేస్తూ పార్టీలో కీలక పదవులు ముస్లిం మైనార్టీలకే ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు. మైనార్టీలంతా టిడిపి వెంటే ఉన్నారని ఆయన అన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ముస్లిలు అభివృద్ధి చెందాలన్నదే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ముస్లిం మైనార్టీలంతా ఎప్పటికి టిడిపి వెంటనే ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నేరాల నియంత్రణకు సిబ్బంది కృషి చేయాలని డిఎస్‌పి కేశప్ప పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. దీర్ఘకాలిక కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. రౌడీషీటర్లు, పాతనే రస్థులను స్టేషన్‌కు రప్పించి. కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. పదేపదే నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలన్నారు. రాత్రిపూట గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. లేకుంటే చోరీలు, ఇతర నేరాలు జరిగే అవకాశం ఉందన్నారు. భార్యాభర్తల ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేయకుండా ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా కాపురాలను చక్కదిద్దాలని పేర్కొన్నారు. జూదగృహాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, లాడ్జీల్లో దాడులు నిర్వహించాలని తెలిపారు. అనుమా నితులను అదుపులోకి తీసుకుని విచారించాలన్నారు. కార్యక్రమంలో రూరల్ సిఐ శివాం జనేయులు, ఎస్ఐలు చంద్రమోహన్, హరిహరప్రసాద్ పాల్గొన్నారు.

రైతులపై 'దొంగ' దెబ్బ

పుల్లంపేట : మండలంలో ఇటీవల రైతులను కొందరు దొంగ దెబ్బతీస్తున్నారు. ముఖ్యంగా మండల పరి ధిలోని అనంతంపల్లి గ్రామంలో పోత్తపి శివ రాంరెడ్డి, తిప్పన ప్రభాకర్ రెడ్డిలకు చెందిన పొలాలతో పాటు కొన్ని గ్రామా లలో పంట పొలాలకు ఉపయోగించే విద్యుత్ మోటార్ వైర్లను కత్తిరించి దొంగతనం చేస్తూ రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఇటీవల అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా పంట నష్టపోయి ఇబ్బందులు పడి పోవడానికి తోడు, ఇప్పుడు ఈ దొంగలు మోటార్ వైర్లు దొంగలి స్తూ రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వైర్లను కట్ చేయడం, వాటిని కాల్చి అందులో ఉన్న కాపర్ ను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని సమా చారం. రాత్రి వేళల్లో పొలాల వద్ద ఎవరు ఉండరని గ్రహించిన ఈ విధమైన దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొం టున్న తమకు దొంగల దెబ్బ మరింతగా ఇబ్బందులు కలుగ చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు గట్టి నిఘా పెంచి దొంగదెబ్బ తీసే ఈ వైరు దొంగలకు చేయాలని పలువురు కోరుతున్నారు.

26న రాజ్యాంగ రక్షణ సభను జయప్రదం చేద్దాం

బి.కొత్తకోట : ఈనెల 26న మదనపల్లి పట్టణంలో తలపెట్టిన రాజ్యాంగ రక్షణ సభ మహానాడును విజయవంతం చేద్దామని భారతీయ అంబేద్కర్ సేన ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సచిన్ పిలు పునిచ్చారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై ఈసభలో చర్చిస్తామని చెప్పారు. దేశం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధిస్తు న్నప్పటికీ దేశవ్యాప్తంగా దళితులపై దాడులు ఆగడం లేదన్నారు.

ప్రతి రైతూ పంట నమోదు చేసుకోవాలి

లింగాల: రైతుల తమ పొలంలో వేసిన పంటను తప్పకుండా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు మంగళవారం లింగాల గ్రామంలో పంట నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు వేసిన ప్రతి రైతూ ఆర్‌బిసి కేంద్రం వద్ద పంటను నమోదు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని చెప్పారు. ఇంకా ఎవరైనా పంటలు నమోదు చేసుకోకుంటే ఆయా గ్రామ పరిధిలోని ఆర్‌బిసి కేంద్రం వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు.

22న బలిజ ఉచిత వివాహ పరిచయ వేదిక

మైదుకూరు : మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని డిసిఎల్ కల్యాణ మండపంలో ఈ నెల 22న బలిజ కులస్తులకు ఉచిత వివాహ పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జీవీఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు రిజిస్ట్రేషన్‌తో ప్రారంభమవుతుందని తెలిపారు. వధూవరుల పరిచయ కార్యక్రమం ,అభ్యర్థులకు కౌన్సెలింగ్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు బయోడేటా, ఫొటోలతో హాజరు కావాలన్నారు.



నీటి వసతికి నోచుకోక వృథాగా ఉన్న తొట్టి

నీటి తొట్లు.. వినియోగిస్తే ఒట్టు..!

ప్రజాశక్తి -ఖాజీపేట

ప్రభుత్వం వేలాది రూపాయలు వెచ్చించి వేసవిలో పశువుల దాహార్తి తీర్చడం కోసం నిర్మించిన నీటి తొట్లు పలుచోట్ల నిరుపయోగంగా ఉన్నాయి. నీటి తొట్ల వినియోగంపై అధికారులు ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదు. వేసవికాలం సమీపిస్తున్నందున చెరువులు, కుంటల్లో నీరు ఇంకిపోయే పరిస్థితులు కనిపిస్తున్న నేపథ్యంలో అధికారులు చర్యలు మాత్రం వాటిని ఉపయోగంలోకి తీసుకురాకపోవడంపై పలువురు పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూనవారిపల్లె, బి కొత్తపల్లి. చెముల పల్లె తదితర గ్రామాలలో నీటి తొట్లను ఏర్పాటు చేశారు. నీటి కనెక్షన్‌కు నోచుకోకపోవడం వల్ల తొట్లన్నీ అలంకారప్రాయంగా మిగిలాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి నీటి వసతి కల్పించి పశువుల దాహార్తి తీర్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుచున్నారు.

లబ్ధి పొందుతూ ప్రశ్నించడం ఆత్మవంచన : వైసిపి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు



ఆధారాలు చూపుతున్న కౌన్సిలర్

ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందుతూ, ఏమి చేసిందని ప్రజల్ని ప్రశ్నించడం ఆత్మ వంచన అని వైసిపి కౌన్సిలర్ వంశీధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల కిందట స్థానిక 9వ వార్డులో 'ఇదేంఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు జగనన్న పథకాల ద్వార లబ్ధిపొందినవారే అన్నారు. టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో పాటు ఎస్.ఎం.బాష, మాజీ కౌన్సిలర్ టప్పాబాష ,గోరే,కరీముల్లా జగన్ ప్రభుత్వంలో లబ్ధిపొందినవారేనని పేర్కొన్నారు. ఎస్ఎంబాష బాష వైసిపి ప్రభుత్వంలో తెల్లరేషన్‌కార్డు పొంది వసతి దీవెన, విద్యాదీవెన పథకాలు లబ్ధిపొందారన్నారు. టప్పాబాష వసతిదీవెన, విద్యాదీవెనతో పాటు రుణమాఫీ, చేయూత లబ్ధిపొందినట్లు ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతి టిడిపి నాయకుడూ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వారేనని, చివరకు వారు ప్రజల వద్దకు వెళ్లి ప్రజల్ని ప్రశ్నించడం ఏంటని వాపోయరు. వారి ప్రశ్నలతో ప్రజలు విసుగెత్తి తిరిగి వారినే ప్రశ్నిస్తుండడంతో టిడిపి నాయకులు ముఖాలు చాటేస్తున్నారన్నారు. ఈ ఎన్నికలకు ముందు టిడిపి నాయకులు చంద్రబాబు రెండు ,మూడు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్ని మభ్యపెట్టి చెడు ఫలితం పొందారని ఎద్దేవా చేశారు. ఈ సారి కూడ ఇదే చరిత్ర పునరావృత్తం అవుతుందని జోష్యం చెప్పారు. వీటన్నిటిపై బహిరంగ సభకు సిద్ధమే అన్నారు. నియోజకవర్గంలో త్వరలో ఖర్మ కార్యక్రమం ఆపేయాల్సి వస్తుందని వంశీధర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు కమాల్‌బాష, సత్యం పాల్గొన్నారు.

కడప-బెంగళూరు రైలు మార్గం మాటేమిటి?

-పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

పిఎం మోడీ గారూ.. సికింద్రాబాద్ - విశాఖ వందే భారత్ రైలు ప్రారంభం సరే.. మరి కడప - రాయచోటి - మదనపల్లి - బెంగ ళూరు నూతన రైలు మార్గం మాటేమిటో ' సమా ధానం చెప్పాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాం డ్ చేశారు. కోటిపల్లి - నర్సాపురం నూతన రైలు మార్గంతో పాటువిశాఖ రైల్వే జోన్ పరిస్థితి ఏమిటో చెప్పాలన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం 2006-07లో కడప - రాయచోటి - మదనపల్లి - బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసిందని చెప్పారు. రైలు మార్గం పొడవు 268 కిలోమీటర్లు ఉండగా కాంగ్రెస్ పాలనలో కడప నుంచి పెండ్లిమర్రి వరకు 20.31 కిలోమీటర్లు పనులు పూర్తి అయ్యినట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పనులు పూర్తిగా నిలిచి పోయాయని అన్నారు. ఇప్పటికైనా కడప - బెంగళూరు, కోటిపల్లి - నర్సాపూర్ నూతన రైలు మార్గాలను పూర్తి చేయడంతో పాటు విశాఖ రైల్వే జోన్ ను ప్రాంభించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

క్రైం కార్నర్

మోటర్ బైకుకు నిప్పు పెట్టిన దుండగులు

ప్రజాశక్తి - వేంపల్లె



కాలిపోయిన మోటర్ బైకును పరిశీలిస్తున్న ఎస్ఐ రఘురాం


స్థానిక గాంధీ రోడ్డులోని రాము లగుడి సమీపంలో మంగళవారం తెల్ల వారు జామున గుర్తు తెలి యని దుండగులు మోటర్ బైకుకు నిప్పు పెట్టారు. దీంతో బైకు పూర్తిగా కాలిపోయిందని బాధితురాలు పేర్కొన్నారు. వేంపల్లెకు చెందిన సర స్వతి గాంధీ రోడ్డులోని రాముల గుడి సమీపంలో నివాసం ఉంటున్నారు. రోజూ లాగే రాత్రి ఆమె తన ఇంటి ముందు స్కూటి పెట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి బయట ఉన్న మోటర్ బైకుకు నిప్పు పెట్టారు. రాత్రి గస్తీ నిర్వహి స్తున్న పోలీసులు గుర్తించి వెంటనే బాధితురాలికి సమాచారం అందించారు. అప్పటికే మోటర్ బైకు పూర్తిగా కాలిపోయింది. బాధితురాలు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ రఘురాం, ఎఎస్ఐ అన్వర్ బాష సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

ఐదుగురు జూదరులు అరెస్టు

నగదు స్వాధీనం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జూదం ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.16,640 నగదును స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఐ సుబ్బారావు వివరాలు వెల్లడించారు. గండికోటలోని హరిత టూరిజానికి ఎదురుగా ఉన్న కంపచెట్ల వద్ద ఐదుగురు మంగతాయి, జూదం ఆడుతున్నట్లు అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందిందన్నారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ సరస్వతి, సిబ్బందితో కలిసి తాము సంఘటనా స్థలానికి చేరుకుని ఐదుగురు నిందితుల్ని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.



జూదర్లతో ఎస్ఐ సుబ్బారావు, సరస్వతి, పోలీసులు